ఆర్ఎంపి, పిఎంపీలకు చట్ట బద్ధత కల్పిస్తుంది:
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సారాయి కేసులో ఒకరి అరెస్టు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 339 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 03 డిసెంబర్ 2024



# సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చు కున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

● పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? ● ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి ● మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం

● మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి! ● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి ● ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం ● అంబులెన్సులు ప్రారంభించిన సీఎం ● సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన ● దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం ● ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది ● హైదరాబాద్‌లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్దిగృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్



**హైదరాబాద్,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య

వివరాలు 2లో

# మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

- పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ
- నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు
- సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!




# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

● పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

● ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ



**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే

వివరాలు 2లో



# మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

● ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు ఒకలా రేవంత్

● రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల

● రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు,

వివరాలు 2లో

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

● అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ ● ముగ్గురు చిరు వ్యాపారులు దుర్మరణం



**వికారాబాద్, 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగా రెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ బీభత్సంతో ఈ ప్రాంతం భీతావహంగా మారంది. హైదరాబాద్ -బీజాపుర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని

వివరాలు 2లో

# కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్




**సిద్దిపేట,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారం భించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు. రేవం త్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజ కవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాం గ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందో ళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

# నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



## జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

● మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీవో 317కు సంబం ధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభు త్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాం టి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై భీతావహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గమనించిన కూరగాయల వ్యాపారులు పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు కూలిన చెట్టును జేసీబీతో పక్కకు తొలగించారు. ఘటనా స్థలానికి కి.మీల దూరంలో ఆదివారం కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొని బీడీఎల్ ఉద్యోగి దంపతులు దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




**న్యూఢిల్లీ,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో–యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభ తరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019 లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మా త్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటి కి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

## తెలంగాణ సమాజమే మా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతి పక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపర చాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ఫ్లైస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)

పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్సను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

● పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ

● నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు

● సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!



**న్యూఢిల్లీ,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీనిపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం ఇద్దరు పరిశీలకులను నియమించింది. మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్టే. నూతన సీఎం బీజేపీ నుంచే వస్తారని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకారోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దరేకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను నేడు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయస్థాయి అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలుస్తోంది.

## నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు? మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా? ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు? అని రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# ఇల్లులు కొనిస్తానని చెప్పి దంపతులు ఘరానా మోసం!

- హన్మకొండలో ఆలస్యంగా వెల్లుల్లిలోకి వచ్చిన ఘటన
- 15 మంది బాధితుల దగ్గర మూడు కోట్లు కాజేసిన దంపతులు



**పరకాల, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మధ్యతరగతి కుటుంబాలకి ఇల్లు కొనుక్కోవాలని కోరిక ఉంటుంది. ఆ కోరికనే ఆసరాగా చేసుకొని హన్మకొండ గోపాలపురం కు చెందిన ఇస్లావత్ స్వామి అతని భార్య ఇస్లావత్ సునీత అదే తండాకు చెందిన వారి బంధువులకు హనుమకొండలో ఇల్లులు ఇప్పిస్తామని చెప్పి సుమారు 15 మంది దగ్గర రూ.3 కోట్ల రూపాయలను కాజేశారు. తాము మోస పోయమని గ్రహించిన బాధితులు.. పోలీస్ లను ఆశ్రయించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...ఇస్లావత్ స్వామి ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పని చేస్తుండగా, అతని భార్య ఇస్లావత్ సునీత బట్టల దుకాణం ఏర్పాటు చేసుకొని అక్కడికి వచ్చే మధ్యతరగతి మహిళలే టార్గెట్ గా పెట్టుకొని వారికి మాయమాటలు చెప్పి వారి దగ్గర 118 మంది బాధితుల నుండి సుమారు రూ. 24 కోట్ల రూపాయల డబ్బులను కాజేశారు.కాజేసిన చేసిన డబ్బుతో హైదరాబాద్, హన్మకొండ ప్రాంతాల్లో విలాసవంతమైన భవనాలు తీసుకొనిఎంజాయ్ చేస్తున్నారు...ఈ కిలాడి దంపతుల ద్వారా మోసపోయామని గ్రహించిన బాధితులు మొత్తం 118మంది కలిసి వారి ఆచూకీ కోసం వెతక సాగారు... హనుమకొండలోని వడ్డేపల్లిలో రహస్యంగా నివాసం ఉంటున్నారని తెలుసుకొని బాధితులు... మోసకారి దంపతుల ఇంటికి వెళ్లి ప్రశ్నించగా బాధితులపై దురుసు ప్రవర్తన చేయగా తక్షణమే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు... అనంతరం బాధితులు మాట్లాడుతూ..తక్కువ ధరకే ఇండ్లు ఇప్పిస్తా అంటూ..మాయ మాటలు చెప్పి, కోట్లలో డబ్బులు వసూల్ చేశారు. తమకు న్యాయం చేయాలని... బాధితులు కోరుతున్నారు.

# సీపీఎం పార్టీ మహాసభ జయప్రదనికి ధన్యవాదములు

- సీపీఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు




**నర్సంపేట, డిసెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** నవంబర్ 29, 30 తేదీలలో నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సిపిఎం వరంగల్ జిల్లా 20వ మహాసభలకు సహాయ సహకారాలు అందించిన వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో వరంగల్ జిల్లా మహాసభలు 1995 సంవత్సరంలో దాదాపు 30 సంవత్సరాల తర్వాత నర్సంపేట పట్టణంలో నిర్వహించడం జరిగింది, ఈ వరంగల్ జిల్లా 20వ మహాసభలు అంగరంగ వైభవంగా విజయవంతంగా జరుపుకోవడం జరిగింది,ఈ జిల్లా మహాసభలకు సహాయ సహకారాలు అందించిన ప్రజలకు వ్యాపారస్తులకు, మున్సిపల్ అధికారులకు, పోలీసులకు, పత్రిక విలేకరులకు పార్టీ సానుభూతిపరులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని అందుకోసం ఈ మహాసభలు వేదిక అయ్యాయని రాబోవు కాలంలో నర్సంపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టులకీ పూర్వ వైభవం తీసుకురావడం కోసం ఈ మహాసభల ఉత్సాహంతొ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య కోరబోయిన కుమారస్వామి నమిండ్ల స్వామి, పరికి మధుకర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ కందికొండ రాజు, బోడిగే సమ్మయ్య,కలకోట అనిల్, ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి గంగరపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణ, ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ వాయు కాలుష్య నియంత్రణ దోనోత్సవ ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంపై హనుమకొండ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయ అర్చ్ ఆవరణ నుంచి కేఎంసీ వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జెండా ఊపి కార్యక్రమానికి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ప్రజా పాలన విజయోత్సవాల నియోజకవర్గం పర్యవేక్షకులు అరపెల్లి మోహన్ ఈ కార్యక్రమలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలకు ప్రభుత్వ వైద్యం దూరం

- హాస్పిటల్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అందోళన




**గార్ల, డిసెంబర్2(పిసిడబ్ల్యూ న్యూస్):** 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో వైద్యులు, సిబ్బంది పూర్తి స్థాయిలో లేక రోగులకు పూర్తి స్థాయిలో చికిత్స అందక హాస్పిటల్ నిరుపయోగంగా మారుతుందని సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. హాస్పిటల్ సమస్య లను పరిష్కరించాలని సిపిఎం అధ్వర్యంలో సోమవారం హాస్పిటల్ ఎదుట అందోళన నిర్వహించి, వైద్య అధికారి హన్మంతరావు కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా,మండల నాయకులు భూక్య హరి నాయక్,కందునూరి ఈశ్వర్ లింగం,అంబటి వీరాస్వామి, వి.వెంకటేశ్వర్లు,భాగం లోకేశ్వరావు,కె. మహేశ్వరావు, వెంకటరెడ్డి,సంగు నాగరాజు, కె.సుజాత,బి.లక్ష్మీ, ఎస్.ఉమావతి, టి.నాగమణి, ఎస్.విజయ, ఎ.మంగమ్మ,టి.పద్మ,కార్యకర్తలు,రోగులు పాల్గొన్నారు.

# నూతనగా విధుల్లోకి చేరిన కానిస్టేబుల్స్‌కు దిశా, నిర్దేశం చేసిన పరకాల ఏసిపి



**పరకాల, డిసెంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** నూతనగా విధుల్లోకి చేరిన కానిస్టేబుల్స్ కు, ఏసీపీ కిషోర్ కుమార్ దిశా, నిర్దేశం చేశారు. సోమవారం పరకాల పట్టణంలో పరకాల ఏసిపి కార్యాలయంలో ఇటీవలే నూతనంగా వీధిలోకి చేరిన కానిస్టేబుల్ లకు వారు చేయవలసిన విధుల గురించి వారికి దిశా నిర్దేశం చేసి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. కొత్తగా విధుల్లోకి వచ్చిన సిబ్బంది అందరూ క్రమశిక్షణతో, అంకితభవంతో, పనిచేయాలని, స్టేషన్లో చేయవలసిన విధులను సీనియర్ల నుండి నేర్చుకోవాలని, ప్రతి పనిని శ్రద్ధగా, ప్రతి పనిని శ్రద్ధగా చేస్తూ పోలీస్ స్టేషన్ కు మంచి పేరు తేవాలని. తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్, శాయంపేట సిఐ రంజిత్ రావు, శాయంపేట సీఐ,పరకాల ఎస్ఐలు రమేష్, శివ కృష్ణ, దామెర, శాయంపేట ఎస్సై ప్రమోద్, దామెర ఎస్సై అశోక్, ఆత్మకూర్ ఎస్సై పరమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు శేషగిరిరావు స్మారకార్థం చదరంగం క్రీడా సామాగ్రి వితరణ





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 2(పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని పోల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం40 మంది విద్యార్థులకు సుమారు రూ.లు 5000 విలువ గల ఒక్కో విద్యార్థికి ఒక్కో చదరంగం బాక్సును కీర్తిశేషులు, గ్రామ పెద్దలు కొండపల్లి శేషగిరిరావు స్మారకార్థం వారి శ్రీమతి ఇందిరా దేవి చేతుల మీదుగా వారి కుమారులు వేణుగోపాలరావు, లక్ష్మీనరసింహారావు, జగదీశ్వర్ రావు ప్రోత్సాహంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఇందిరా దేవిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమా, సహ ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి,నిరుపేదలకు అండగా నిలవాలి

- నంది అవార్డు గ్రహీత ప్రభు..
- దుప్పట్లు చీరలు పంపిణీ చేసిన సునీల్‌కు ఘనంగా సన్మానం



**జమ్మికుంట, డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో నివాసం అంటున్న నిరుపేద వృద్ధులు వితంతువులకు చలి వణికిస్తున్న సమయంలో కన్న వారే పట్టించుకోని ఈ రోజుల్లో జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సోమవారం (10) కుటుంబాలకు (10) వేలు విలువ చేసే దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ సునీల్ మానవత్వంతో గత 25 సంవత్సరాల నుండి జమ్మికుంట ప్రాంతంలో ఉన్నటువంటి ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు విద్య వ్యాపారంగా కాకుండా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని, తమ విద్యాసంస్థలు చదివినటువంటి నిరుపేద విద్యార్థిని విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు లాయర్లు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మేధావులు అయ్యారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేసి వందలాది కుటుంబాలకు చేయూతను అందించడంలో ముందు వరుసలో ఉన్నాడని అభివర్ణించాడు. ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు.మారుతి నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి కాగితాలు ఇనుప సామాన్లు ఏరుకుని జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి పక్కా ఇండ్లు, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం సునీల్ శాలువాతో సత్కరించి అభినందనలు, కృత్జతలు తెలిపారు.

# ఆర్ఎంపి, పిఎంపీలకు చట్ట బద్దత కల్పిస్తుంది: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ఆర్ఎంపి, పిఎంపి వెల్పర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లాలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్య సోదరులు గ్రామీణ ప్రాంతంలో పేదలకు అందుబాటులో వైద్యం అందిస్తూ. గ్రామాల్లో సీజనల్ వ్యాధులను ప్రజలకు అవగాహనతో పాటు వైద్యం అందిస్తూ ఉన్నారని అదేవిధంగా మండల కేంద్రంలో భవనం నిర్మించుకోవడం శుభదినము. జిల్లా కేంద్రంలో కూడా 50 లక్షలతో భవనము త్వరలోనే నిర్మిస్తానని ఆర్.ఎం.పి, పి.ఎం.పి సోదరులకు, హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఆర్.ఎం.పి పిఎంపి వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్, మండల అధ్యక్షులు రాజకుమార్ ప్రధాన కార్యదర్శి భద్రయ్య అధికార ప్రతినిధి చేపూరి రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్,, ఉపాధ్యక్షులు కుమార్, రఘు అశోక్ మోహన్ రెడ్డి అదేవిధంగా అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు రాష్ట్ర నాయకులు వెంకటనారాయణ కుమార్ స్వామి మండలంలోని వైద్యమిత్రులు సీనియర్ నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**హసన్‌పర్తి, డిసెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వివోఏ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పట్టూరి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్ లో జరిగిన యూనియన్ సమావేశంలో తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అందరి వివోఏ లకు డ్రెస్ కోడ్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వివో కు సంబంధించిన ట్యాబులు ప్రభుత్వం కొని ఇవ్వాలని కోరారు. అతి త్వరలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అతి త్వరలో వివోఏ లకు తీపి కబురు నూతన సంవత్సరములో చెప్పనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొక్క బిక్షపతి, ప్రధాన కార్యదర్శి విజయ, కోశాధికారి ప్రేమలత, హసన్ పర్తి మండల అధ్యక్షులు కవిత, ప్రధాన కార్యదర్శి సునీత, అయినవోలు మండల అధ్యక్షులు పూలక్క, పరకాల మండల అధ్యక్షులు సాంబయ్య, నడిగూడ మండల అధ్యక్షులు ధనక్క, ఆత్మకూరు మండల అధ్యక్షులు రాధ, శాయంపేట ప్రధాన కార్యదర్శి సుహాసిని, దామెర మండల అధ్యక్షులు హైమ తదితరులు పాల్గొన్నారు.



# రౌడీషీటర్లూ అలజడులు సృష్టిస్తే.. తస్మాత్ జాగ్రత్త ..!

- అక్రమ వసూళ్లకు దూరంఉంటూ సత్ప్రవర్తనతో మెలగాలి
- శాంతిః భద్రతలకు విఘాతం కలిగించకుండా కౌన్సిలింగ్: మొగుళ్లపల్లి ఎస్ఐ బి ఆశోక్



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని రౌడీ షీటర్లూ సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని, తస్మాత్ జర జాగ్రత్త అంటూ. మొగుళ్లపల్లి ఎస్ఐ బి ఆశోక్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. సోమవారం మండలంలోని రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రౌడీ షీటర్ అంటూ ప్రజలను బెదిరింపులకు గురి చేసిన, అక్రమ వసుళ్లకు పాల్పడిన రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. రౌడీ షీటర్లు నాయకుల, అధికారుల పేర్లు చెప్పి బెదిరిపులకు గాని, డబ్బు వసూళ్ళకీ గాని పాల్పడితే ప్రజలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.

## రక్త దానం చేసి చిన్నారి ప్రాణాలు కాపాడిన సయ్యద్ ఉమర్...



**కరీంనగర్, డిసెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్న రాత్రి 49 రోజుల పాపకి ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం AB పాజిటివ్ బ్లడ్ ఎమర్జెన్సీగా కావాలి అని డాక్టర్లు చెప్పడంతో బ్లడ్ బ్యాంకులను సంప్రదించడంతో పాటు, పలు వాట్సప్ గ్రూపులలో సంప్రదించగా వెంటనే స్పందించి సయ్యద్ ఉమర్ కరీంనగర్ నుంచి రాత్రి బయలుదేరి వచ్చి తెల్లవారు జామున 4 గంటలకు రక్త దానం చేయడం జరిగింది, వారి యొక్క గొప్ప సేవా హృదయానికి మిత్ర బ్లడ్ సెంటర్ తరపున ... ఆ పాప వాళ్ళతల్లిదండ్రుల తరపున. మరియు సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్ ఇనిస్టిట్యూట్ తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి శాలువా, ట్రోఫీతో సత్కరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### - సివిల్ సప్లై డిఎమ్ కృష్ణవేణి



**బయ్యారం,డిసెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):**మండలంలోని గంధంపల్లి రైతు సహాకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సివిల్ సప్లై డిఎమ్ కృష్ణవేణి తనిఖీ చేశారు. డి.ఎం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్లలో రైతులకు మౌలిక వసతులతో పాటు , అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరిధాన్యం పై టార్పలిన్లు సమకూర్చి ధాన్యం తడువకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ తనిఖీ లో రైతు సహకార సంఘం సిబ్బంది సిఈఓ అనూష,వీరభద్రం,సతీష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**బెజ్జంకి, డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విస్తృతంగా పర్యటించారుతెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొని 2కె రన్ ప్రారంభించారుమండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గతంలో ఇచ్చిన హామీ మేరకు అసంపూర్తిగా ఉన్న డార్మెటరీ హాల్ నిర్మాణానికి 24 లక్షల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గత వర్షాకాల సమయంలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారుడ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు ఆతి త్వరలోనే డ్రైనేజీకి ప్లానింగ్ చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.

## వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయి ఎంపికైన విద్యార్థినీని అభినందించిన ప్రిన్సిపాల్ మేకల రమేష్



**చిట్యాల, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా మండల్ లేవలో పునరుత్పాదక ఇంధన వనరులు. అనే అంశంపై జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల చిట్యాల లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ద్వితీయ బహుమతి పొంది జిల్లాలో ఎంపికైన కీసర కీర్తి, టెన్త్ క్లాస్, విద్యార్థినిని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్, వాసాల వెంకటేశ్వర్లు, వాణి, జోత్స్నా, సమీరా, ఆయేషా రాజు, శివ, ఎండి కలీం పాషా ఆరేపల్లి రామస్వామి, వేల్పుల భాస్కర్, పుట్ట రాజు, శ్రీలత, సాగర్, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, ప్రసన్న, ఎండి శబరుద్దీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: దావ వసంత సురేష్





**జగిత్యాల,డిసెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు లో గల గురుకుల పాఠశాలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించి అక్కడున్న విద్యార్థులు సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి పాఠశాల నుండి కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమానికి నడుచుకుంటూ వెళ్లి పాఠశాలలో ఉన్న సమస్యలను కలెక్టర్ కు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ . దీనికి గాను కలెక్టర్ డి ఈ ఓ తో మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అత్యంత దయనీయం పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అరకొర నిధులు ఏర్పాటు చేస్తుందని,కనీసం నాణ్యమైన భోజనం పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. అన్ని వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యావంతులై తెలంగాణ ఖ్యాతిని లోకానికి చాటి చెప్పాలనె ధృడ సంకల్పంతో కేసీఆర్ గురుకుల పాఠశాలలు ప్రారంభిస్తే ,వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు.కాస్మోటిక్ చార్జీలు పెంచారంటూ రాష్ట్రం లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు,కానీ ఇక్కడ కనీసం సబ్బులు కూడా ఇవ్వలేదు అంటూ విద్యార్థులు తమఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప అధ్యక్షుడు వోలెం మల్లేశం చింత గంగాధర్ వెంకటేశ్వర్లు గంగారెడ్డి చిట్ల రమణ ప్రణయ్ భగవాన్ మనోజ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అక్క బాగున్నావా అంటూ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డినిపాలకుర్తి ఐలమ్మ అంటూ ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి
- నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 2( పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సోమవారం కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తోపాటు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి అక్క బాగున్నావా ఆంటూ ఝాన్సీ రెడ్డి ని అప్యాయంగా పలకరించారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ని పలకరిస్తూ యంగ్ లీడర్ అంటూ సంబోధిస్తూ పాలకుర్తి ఐలమ్మ అని ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం చేయూతను అందించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు రైతుల రుణ మాఫీ, కెనాల్ కాలువలు, పూర్తి రోడ్లు మరమత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## నర్సింగ్ కళాశాలకు సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్గా శంకుస్థాపన...



**కరీంనగర్ జిల్లా,డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుండీ వర్చ్యువల్ గా శంకుస్థాపన చేశారు.కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి నర్సింగ్ కళాశాల నుంచి నిర్వహించిన వర్చ్యువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమీలా సత్పతితో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నైతిక బాధ్యత వహిస్తూ సీతక్క మంత్రి పదవికి రాజీనామా చేయాలి

- ములుగు-ఏటూరు నాగరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ పై ఖండన
- సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్



**హైదరాబాద్, డిసెంబర్-2(పిసీడబ్ల్యు న్యూస్):** ములుగు-ఏటూరునాగారంలో ఏడుగురిని ఎన్ కౌంటర్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పోలీసులు కాల్చిచంపడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ములుగు సీతక్క వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ 2024, డిసెంబర్-1 న ఆదివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. బిడ్డలు చస్తుంటే మంత్రి పదువులే నీకు ముఖ్యమా అని నిలదీశారు. కెసిఆర్ దోర తనానికి మావోయిస్టులు ఉంటే బాగుండేదని ఎన్నికల సందర్భంలో ప్రచారం చేసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీతో కల్సి తెలంగాణలో నెత్తుటి ఎర్లు పారిస్తున్నారని ఆగ్రహించారు. కేసీఆర్ దొరతనానికి దొరల గడీలను కూల్చడానికి అన్నలు ఉంటే బాగుండేది అని ఎన్నికల ప్రచారంలో సమర్థించి, నేడు అధికారం చేపట్టగానే అందుకు విరుద్ధంగా వ్యవహరించడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిచాలని కోరారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను, పోరాడే వివిధ సెక్షన్ల ప్రజానీకాన్ని మావోయిస్టులు అనే పేరుతో మట్టుపెడుతున్నారని అన్నారు. అందులో బాగంగానే తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో చేతులు కలిపి మావోయిస్టుల రక్తం కండ్ల చూస్తున్నారని మల్లేపల్లి ప్రభాకర్ తీవ్రంగా మండి పడ్డారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ కేంద్రంలో అధికారం ఉన్నప్పుడు ఆపారేషన్ గ్రీన్ హంట్ చట్టం తెచ్చి, బడా కార్పొరేట్ కంపిణీలకోసం ఎంతో మంది ఆదివాసీలను చంపిందని గుర్తుచేశారు.దానికి తోడు ఇప్పటి బీజేపీ ప్రభుత్వం అధికారికంగా అన్ని హక్కులను పోలీసు, మిలటరీ బలగాలకు కిచ్చి, అడివిలో ఉన్న వారిని కాందిశికులుగా బంధించి, పోలీసు క్యాంపులల్లో ఉంచి, అన్ని చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపుతున్నారని ఆరోపించారు.ఇది కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న మారణహోమం అని, ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక చర్యలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. దీనిపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## పాఠశాలల్లో ఆహార భద్రత కమిటీల ఏర్పాటుకై సమీక్షా

- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు పక్కా ప్రణాళికలు
- మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్



**బయ్యారం,డిసెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ ఆశ్రమ, గిరిజన, రెసిడెన్షియల్,ప్రైమరీ, జిల్లా జెడ్పీ పాఠశాలల నందు మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన మెనూ పాటిస్తూ పౌష్టికమైన ఆహారం విద్యార్థులకు అందించాలని, అపరిశుభ్రత లేకుండా చూడాలని, దానికి గాను ప్రత్యేకంగా మండల కమిటీ, అబ్జర్వేషన్ కమిటీ లు వేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల ప్రభుత్వ ఏకలవ్య,కస్తూరి భా గాంధి ఆశ్రమ,గిరిజన పాటశాల,హై స్కూల్, ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సోమవారం మండల ఎం.ఇ.ఒ దేవేంద్ర చారి అధ్యక్షతన ఫుడ్ సేఫ్టి కమిటీల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ డివిజనల్ అధికారి శ్రీనివాస్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి విద్యను అందించాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు వంటకాలను పరిశీలించి,రుచి,నాణ్యత ఉంటేనే విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రతిరోజు విధిగా ఈ కార్యక్రమం నిర్వహించ వలసిందిగా సంబంధిత పాఠశాల హెచ్ఎం లకు, హాస్టల్ వార్డెన్ లకు తెలిపారు. విద్యార్థులకు అందించే పౌష్టికాహారంలో ఎటువంటి లోటు,పాటులు జరిగిన ఆ పాఠశాల ఫుడ్ సేఫ్టి కమిటీ బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి కమిటీలో వార్డెన్ లేదా ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రణాళికలు చేసుకొని ఎప్పటికప్పుడు మండల కమిటీ కన్వీనర్, మండల విద్యాశాఖ అధికారి మానిటరింగ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. దీనిపై మండల స్పెషల్ ఆఫీసర్ ఆద్వర్యంలో కమిటీ లో తహశీల్దార్,ఎంపీడీవో, ప్రాథమిక వైద్యాధికారి , విద్యాశాఖ అధికారి తదితరులు తనిఖీలు చేయవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో విజయలక్ష్మి,మండల తహసీల్దార్ బి.విజయ, పాటశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని మాదగోని సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదగొని సత్యం మాట్లాడుతూ. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయని. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,యాదగిరి ముదిరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి ఆధ్వర్యంలో రైతులకు డ్రైవర్లకు అన్న ప్రసాదం ఏర్పాటు





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన మొరిపిరాలలోని భాగ్యలక్ష్మి పత్తి మిల్లులో భాగ్యలక్ష్మి కొటేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో ఆరవ రోజు రైతులకు మరియు వాహనదారుల డ్రైవర్లకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు మరియు డ్రైవర్లు లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారిని, భాగ్యలక్ష్మి కోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యాన్ని అభినందించారు. ఏసీడీసీ లయన్ రేగురి వెంకన్న, లయన్ యశ్వంత్ మొదలగు వారు పాల్గొన్నారు. అన్న ప్రసాదం సేవించిన వారందరూ అన్నదాత సుఖీభవ అంటూ దీవెనలు అందించారు. పేదవారికి ఇలాంటి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం నిరుపేదలకు పంచభక్ష పరమాన్నం తో సమానం అని అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పరిశీలన

- ధాన్యాన్ని తార్పాలిన్లు కప్పి భద్రపరచుకోవాలని
- సహాయ వ్యవసాయ సంచాలకులు కె.దామోదర్ రెడ్డి
- తాసిల్దార్ కిరణ్ కుమార్





**ఖానాపూరం, డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలలో పలు వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను పరిశీలించిన అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట కే.దామోదర్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రం, అశోక్ నగర్, బుదరావుపేట,అయోధ్య నగర్,రాగం పేట తో పాటు పలు గ్రామాల సందర్శించిన వర్ష సూచన ఉన్నందున, రైతులు తప్పకుండా ప్రతి వరి ధాన్యపు కుప్ప పైన టార్పాలిన్ లను ఖచ్చితంగా కప్పుకోవాలని, పరిధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని తెలిపినారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఖానాపూర్, భోగ శ్రీనివాస్,వ్యవసాయ విస్తరణ అధికారి అంకుష్ వలి , రైతులు పాల్గొన్నారు.అలాగే,తహసిల్దార్ ఖానాపూర్ పి.కిరణ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ భోగ శ్రీనివాస్ పలు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి అకాల వర్ష సూచన ఉన్నందున, తమ యొక్కవరి ధాన్యాన్ని తార్పాలిన్లు కప్పి రక్షితంగా, భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. అలాగే 17% లేదా అంతకన్నా తక్కువ వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలించాలని ప్రతి సెంటర్ ఇన్చార్జి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలేష్,అన్ని సెంటర్ల ఇన్చార్జిలు మరియు రైతులు ఉన్నారు.

# పేదలకు సేవ చేయడం.. అభాగ్యులకు అండగా నిలవడం భిన్నత్వంలో ఏకత్వం హిర ఫౌండేషన్ లక్ష్యం

- మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ వెల్లడి
- హిర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతకుంటలో కుల, మతాలకతీతంగా 250 మంది పేదలకు బ్లాంకేట్ల పంపిణీ

**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** పేదలకు సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి హవేలీ మండలం చింతకుంట శాంతినగర్ గ్రామంలో ప్రాంతంలో హిర ఫౌండేషన్ వింటర్ ప్రాజెక్టు 2024 ద్వారా ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో... హిందూ, ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చెందిన దాదాపు 250 మందికి బ్లాన్కెట్లను చలికాలం దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రంజాన్ మాసంలో పేదలకు నిత్యవసర సరుకులతో పాటు, బట్టలు అందించడం, బక్రీద్ మాసాన్ని పురస్కరించుకొని మాంసం పంపిణీ కార్యక్రమం, శీతాకాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణీ, గ్రామాల్లో అవసరం ఉన్న చోట మస్జీదుల నిర్మాణం, మిలదున్నబి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ, మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు చేసి ముస్లిం సమాజాన్ని చెడు మార్గం గుండా వెళ్లకుండా సన్మార్గంలో తీసుకువచ్చే విధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేస్తున్నామని చెప్పారు. కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పడమే హిరా ఫౌండేషన్ లక్ష్యమని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు దాతలు విరివిగా విరాళాలు అందించి, హిర ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చింతకుంట తాజా మాజీ ఎంపిటిసి బానోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్, హఫీస్ రిజ్వాన్ ఫలాహి, డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, అహ్మద్ జైది, హిర ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ రఫీ, హాఫిజ్ అహ్మద్ హిష్జి, కలీం శరీఫ్, ముఖరం పాల్గొన్నారు.




# కుష్టు వ్యాధిపై పూర్తిస్థాయిలో ఇంటింటికి సర్వే నిర్వహిస్తాం

- పీహెచ్సీ డాక్టర్ పోరాండ్ల నాగరాణి



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి జాతీయ కుష్టు వ్యాధిపై పూర్తిస్థాయిలో ఇంటింటికి తిరుగుతూ సర్వే చేసి రోగ నిర్ధారణ చేస్తామని ఆమె అన్నారు. జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో ఇంటింటికి కుష్టు వ్యాధి పై అవగాహన మరియు నిర్ధారణ ఉద్యమం కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం ఈరోజు అనగా డిసెంబర్ 2 నుండి 14 రోజులు నడుస్తుందని, ఈ కార్యక్రమంలో మా ఆశా కార్యకర్తలు ఏఎన్ ఎం లు, వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో సర్వే చేస్తారని డాక్టర్ నాగరాణి, తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల ప్రజలు మా వైద్య సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని తెలియజేసినారు. అదేవిధంగా SC బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితం మందులు ఇచ్చినారు విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గూర్చి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేసినారు. అలాగే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవత, డాక్టర్ సంధ్య, హాస్టల్ వార్డెన్స్, సూపర్వైజర్ సునీత, శ్రీలత ,స్టాఫ్ నర్స్ సరిత ,కల్పన,, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ ,వైద్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో బుక్య లక్ష్మణ్ చేరిక




**బయ్యారం, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ నాయకులు భూక్య లక్ష్మణ్ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (చంద్రన్న వర్గం) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్ మాట్లాడుతూ.. కామ్రేడ్ భూక్య లక్ష్మణ్ పార్టీలో గతంలో పూర్తి కాలం కార్యకర్తగా, రైతు కూలి సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారని,అనివార్య కారణాల వలన పార్టీకి దూరంగా ఉన్నారని తెలిపారు. తిరిగి పార్టీలో చేరడం సంతోషకరం అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయ సిద్ధాంతం వెలుగులో పనిచేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతిఘటన ఉద్యమాలను ప్రజా పోరాటాలను ఈ జిల్లాలో నిర్వహిస్తుంది. ఈ ప్రజా పోరాటాలను చూసి జిల్లాలో అనేక మంది ఇతర పార్టీల నుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం కోసం ముందుకొస్తున్నారు. భవిష్యత్తులో జిల్లాలో ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు సనప కొమ్మయ్య, ఎస్ కే బాబన్న, ఉపేందర్, నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట్ మండల సేవాలాల్ సేన యూత్ అధ్యక్షులుగా బానోత్ రవి నాయక్ ఎన్నిక



**కాసిపేట ప్రతినిధి, డిసెంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, లంబాడి తండ కె గ్రామంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షు అన్లు గుగ్లోత్ మల్లేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కమిటీ అత్యవసర సమావేశం మరియు కాసిపేట మండల్ యూత్ అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర తిరుపతి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజానంద్ నాయక్, విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ ప్రసంగిస్తూ ఈనెల 8 తేదీ నుండి భద్రాది కొత్తగూడెం నుండి ఆదిలాబాద్ జిల్లా వరకు ప్రజారాగ్ జోల్ యాత్ర నిర్వహించడ జరుగుతుందని గిరిజనుల సమస్యలపై గిరిజన హక్కుల పోరాట సాధనకై యాత్ర నిర్వహించడం జరుగుతుంది కాబట్టి జిల్లాలో ఉన్న బంజారా గిరిజనుల బిడ్డలు ప్రతి ఒక్కరూ ఈ ప్రజా రగ్ జోల్ యాత్రలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. అదేవిధంగా సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలు కూడా ఎన్నుకోవడం జరిగింది. కాసిపేట మండల యూత్ అధ్యక్షులుగా బానోత్ రవి నాయక్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ధారావత్ కైలాస్ నాయక్,జిల్లా విద్యార్థి సేన అధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ధారావత్ రమేష్ మరియు బాదావత్ రమేష్, జిల్లా కార్యవర్గ నిర్వహక అధ్యక్షులు అజ్మేరా రాజేష్, జిల్లా యూత్ అధ్యక్షులు భూఖ్య రమేష్,భీమారం మండల అధ్యక్షులు మోతిలాల్, లంబడి తండ కె గ్రామ అధ్యక్షులు రాజు, గ్రామ నాయక్ గనిరాం, యూత్ కార్యదర్శి నాగేష్, సోమ గూడెం కే గ్రామ నాయక్ శ్రీనివాస్ నాయక్, మరియు సేవాలాల్ సేన సైనికులు గూగుల్త్ భీమా దేవ్ సింగ్ తిరుమల్ రాజమల్లు పాల్గొన్నారు.

# అంత్యక్రియల చార్జీల పెంపునకు ఉత్తర్వులు...



**హుజురాబాద్, డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు మరణిస్తే ప్రభుత్వం ఇస్తున్న అంత్యక్రియల ఖర్చులను రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్(247) ద్వారా సోమవారం ఉత్తర్వులు జారీచేసిందని తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మజాహిద్ హుస్సేన్ తెలిపారు.మొదటి పే రివిజన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులను గత ప్రభుత్వం పదేళ్లు అయినా జారీ చేయలేదని,ప్రస్తుత ప్రభుత్వం అంత్యక్రియల ఖర్చులు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తమ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ముకాహిద్ హుస్సేన్ తెలిపారు.

# ఆదర్శ రైతు వెంకటేశ్వర్లుకు మిలియనీర్ పురస్కారం అవార్డు



**మంథని, నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలోని పూసాలో జరిగిన కిసాన్ మేళాలో మన రాష్ట్రం నుండి 12 మంది ఎంపిక య్యారు. ఇందులో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామం నుండి వేముల వెంకటేశ్వర్లు కూడా ఉన్నారు.జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, జాతీయ వ్యవసాయ మాసపత్రిక కృషి జాగరణ సంయుక్తంగా ప్రధానం చేసే మిలినీర్ పురస్కా రాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురుని ఎంపిక చేశారు. మూసా ధోరణి పద్ధతిలో పంటలు సాగు చేయకుండా విభిన్న పంటలను ఎంచుకుని సుమారు 18 ఎకరాల్లో అల్లం, ఉల్లి, డ్రాగన్ ఫ్రూట్, మహాగని, సరుగుడు, ఆయిల్ ఫామ్, వరి పంటలను సాగుచేసి, మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలిచిన వేముల వెంకటేశ్వర్లు ఈ పురస్కారానికి ఎంపిక అయ్యారు. సోమవారం రోజు ఢిల్లీలోని పూసలో జరిగిన కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధికారుల చేతుల మీదగా మెమోంటో అందుకున్నారు.జిల్లాలోని మొదటి ఆదర్శ రైతుగా ఎంపికైన వెంకటేశ్వర్లను పలువురు అభినందించారు.

# మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించినా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**టేకుమట్ల, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గర్మిల్లపల్లి నివాసి దాసరపు సాలమ్మ ఇటీవలె మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ వారి కుటుంబానికి 50 kgల రైస్ బ్యాగ్ ను అందించి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఆడెపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బండి రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, కోశాధికారి శాస్త్రాల కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబెల్లి విజేందర్, ప్రధాన కార్యదర్శి మద్దెల కుమార్, మాజీ సర్పంచ్ సొరుపాక సదానందం, నల్లబెల్లి మొండయ్య ,దాసారపు సదయ్య, కుమారస్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెంబర్తి గ్రామంలో ఇల్లు దగ్ధం!

**హసన్‌పర్తి, డిసెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** హసన్పర్తి మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన సూర గంగాధర్ కుటుంబానికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో డబ్బులతో సహా ఇంటి సామాగ్రి పూర్తిగా కాలి బూడిద కావడం జరిగింది ఇట్టి సంఘటనను తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు, నాయకులు సందర్శించి సంఘటనకు దారి తీసిన వివరాలను తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగువిధంగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక హసన్పర్తి ఎస్సై మిన్నలపురం సిద్దయ్య, ఆర్ఐ ఎండి పజీల్, నాయకులు, చాతల్ల వేణుగోపాల్, తాళ్ల పెల్లి, కుమారస్వామి, జోరిక పూల, కార్యదర్శి, హేమలత, కారోబార్ సదానందంలు ఉన్నారు.



# ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**● 26 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**● అన్ని రంగాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**మొగుళ్లపల్లి డిసెంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాలలో 26 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన తోపాటు మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధికి బాటలు వేశామని ప్రజల వద్దకి పాలన వచ్చిందని యువతకు కొలువుల జాతర తెచ్చిందని రైతులకు రుణమాఫీ,మద్దతు ధర, సన్న వడ్లకు ఐదువందల బోనస్ రైతులను రాజు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ప్రజా పాలనను అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలకు జవాబుదారీతనంగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా 124 చెరువులు తెగిపోతే పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే 124 చెరువులను 29 కోట్ల 70 లక్షల నిధులతో చెరువులను మరమ్మతు చేయడం జరిగిందని వరదలు నష్టపోయిన వారికి ఇంటికి 15 వేల రూపాయలతో నష్టపరిహారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని 48 గ్రామాలకు నూతనంగా మహిళా సమైక్య భవనాలు నిర్మాణం కోసం ఒక్కో భవనానికి 10 లక్షల నిధులు కేటాయించడం జరిగిందని , దొడ్డు బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రాష్ట్రాలు దాటించి సొమ్ము చేసుకుంటున్నారని గుర్తించిన ప్రభుత్వం వచ్చే ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీకి సన్నద్ధమవుతుందని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి కోసం 12 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ తో అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పులు చేసి మనిషికి రెండు లక్షల రూపాయల అప్పును మోపారని రాష్ట్రంలో ఎనిమిది వేల మంది రైతులు అప్పులతో ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం వారిని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటికో ఉద్యోగం పేరు చెప్పి ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేని అసమర్థుడు కేసీఆర్ అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తొందర్లోనే రైతు భరోసాను కూడా అందిస్తామని ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం తొందర్లో మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇల్లు తోపాటు సోలార్ ప్లాంట్ లు, క్యాంటీన్లు, వడ్డీ లేని రుణాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో. అన్ని రంగాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని దృఢ సంకల్పంతో ఉన్నామని మంత్రి సీతక్క భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహిళ సమైక్య భవనానికి ఐదు కోట్ల నిధులను నేడు కేటాయించడం జరిగిందని రైతులకు ధాన్యం కొనుగోలులో రెండు కిలోలు మూడు కిలోలు తరుగు పేరుతో రైతులను మోసం చేస్తూ కటింగ్ చేస్తే గండ్ర సత్తన్న మిల్లు ముందు కూర్చొని రైస్ మిల్లులు సీజ్ చేస్తామని రైతుల విషయంలో ఎవ్వరు అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని ఎవరైనా సరే తప్పుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని రైతుల వద్ద 40 కిలోల 600 గ్రాములతో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కింటనుకు ఆరేడు కిలోలు తరువు తీసారని తెలిస్తే మాత్రం సహించేది లేదని పది నెలల్లోనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని రానున్న ఎన్నికల్లో మీ దీవెనలు మాపై ఉండాలని నియోజకవర్గ సమస్యలే నా వ్యాపారం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, అప్పం కిషన్ క్యాతరాజు సాంబమూర్తి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు,జిల్లా నాయకులు మంద రవీందర్, బండి సుదర్శన్, తక్కలపల్లి రాజు మోటె ధర్మారావు, క్యాతరాజు రమేష్, పోల్నిని లింగారావు,రెంటాల సంపత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ పరామర్శ



**టేకుమట్ల, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లి కొండ రాజయ్య గౌడ్ చిన్న కుమారుడు ఆకాష్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా,సోమవారం ఆయన ప్రథమ వర్ధంతి పెదంపల్లి గ్రామం లో జరుగగా టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,నాయకులతో హాజరై,ఆకాష్ చిత్రపటానికి అనేవాళ్ళు అర్పించి సంతాపం వ్యక్తం చేసి.రాజయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్ గౌడ్,పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రవేత్త కిరణ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,ఓబీసీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరంగంటి శంకర్ గౌడ్.జిల్లా సీనియర్ నాయకులు,దొంతుల శ్రీనివాస్,కొయ్యల చిరంజీవి, టేకుమట్ల టౌన్ ప్రెసిడెంట్ పేరుమండ్ల క్రాంతి గౌడ్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్.గుర్రపు రాంబాబు, వ్యాసనవేని సతీష్ రావు,దాసరి కుమార్,బూడిద సరోత్తం,బాలు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారు..

**● దీక్షా దివస్ మీటింగు జరుపుకోవడానికి కూడా బిఆర్ఎస్ పార్టీ అవినీతి సొమ్ము ● రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసిన లబ్ధిదారులు ● బిజెపి హామీలను తుంగలో తొక్కి మాటనిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ను విమర్శించడం విడ్డూరంగా ఉంది ● ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం ● పలు కూడళ్ళలో ప్రజాపాలన విజయోత్సవాలకు హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద, నాకా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై.. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి స్థానికులు లబ్దిదారులతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నుండి విముక్తి లభించి ప్రజా పాలన వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. (500) కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, (200) యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే.. సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. BRS పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషూగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ ల బాధ్యులు అస్తపురం రమేష్,మల్లికార్జున్, తిరుమల,రజిత రెడ్డి,కమ్రొద్దిన్, షేక్ శేహెన్ష,సిరాజొద్దిన్,బషీర్, మహమ్మద్ భారీ, షబానా మహమ్మద్,నదిం,జాఫర్ , ఇమామ్,స్వప్న,గన్ను మహేందర్ రెడ్డి,కిరణ్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**తొర్రూరు ప్రతినిధి , డిసెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోడ్రైవర్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారంతొర్రూరులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా డిసెంబర్7న జరుగు ఆటోల బంద్ పోస్టర్లు విడుదల చేశారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతూ ఫైనాన్స్ కట్టలేక దివాలా తీసిన ఆటో డ్రైవర్స్ 12000 సహాయం చేస్తానన్న హామీ అమలు చేయాలని అన్నారు. మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని అన్నారు . రాష్ట్రంలో ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో చదువుకున్న నిరుద్యోగ యువకులు బ్రతుకుతెరువు కోసం ఆటో డ్రైవర్లుగా మారి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. వీరిలో అత్యధిక మంది దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలేనని వారిని ఆదుకోకపోతే ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో ఆటో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఇండ్ల మంజూరు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఓవి చట్ట సవరణ మోటార్ రంగానికి గొడ్డలి పెట్టులా మారిందని దానిని పూర్తిగా ఉపసంహరించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక ఆటో సంఘాలు జేఏసీగా ఏర్పడి డిసెంబర్ 7 తారీఖున జరప తలపెట్టిన ఆటోల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఏ జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్ ఆటో యూనియన్ నాయకులు చిలక మల్లేష్, యాకూబ్ నాయక్ దినేష్ యాకయ్య ప్రభు సుధాకర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి హరిద్ర గౌరమ్మల పూజ

**- ఆర్య వైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షులు సింగిగిరి కొండ రజిని**







**నర్సంపేట, డిసెంబర్ 02,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణం వాసవి కళ్యాణ మండపం నందు జరిగిన కోటి హరిద్ర గౌరమ్మ పూజ కార్యక్రమం రంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది .కోటి హరిద్ర గౌరమ్మ కార్యక్రమం వివరాలు జ్యోతి ప్రజ్వలన,వాసవి మాత ప్రార్థన గీతం పూజ కార్యక్రమం మొదలు, దేవతా ఆహ్వానం కలశ స్థాపన, మాలర్పణ అమ్మవారికి కోటి గౌరమ్మలతో పూజ అమ్మవారికి సారే అప్పచెప్పడం కోటి వత్తి వెలిగించడం కోటి గౌరమ్మ ల సమర్పణ వచ్చిన భక్తులందరి తో కోటి హరిద్ర గౌరమ్మ కార్యక్రమం నకు విరాళాలు అందచేసిన వారికి సన్మాన చేయడం కోటి గౌరమ్మలను పురవీధుల గుండా నర్సంపేటలో శోభా యాత్ర భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్ని తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. ఆర్య వైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షులు సింగిగిరికొండ రజిని, కార్యదర్శి చందా స్రవంతి,కోశాధికారి ఇమ్మడి పద్మ ఆధ్వర్యంలో జరిగింది.



## చెత్తతో నిండిన పరిసరాలు.. చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామ ప్రజలు

**దామెర, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** దామర మండల కేంద్రంలో పందుల వీరవిహారం మండల కేంద్రంలో అభివృద్ధి ఏమోగానీ పందులు వీరవిహారం చేస్తున్నాయి. ప్రతి వాడలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా ఉన్న పందులు నాన్న అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు. పలు కాలనీల నుంచి ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. చెత్తతో నిండిపోయిన మురికి కాలువలు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తకుప్పల నుంచి ముక్కు పుటలదిరే కంపు వాసన వస్తున్నది. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్? వ్యవస్థ పారిశుద్ధ్య నిర్వహణను గాలికొదిలేసింది. ప్రభుత్వం చేపడున్న స్వచ్ఛభారత్ అనవాళ్లు ఇక్కడ ఏ మాత్రం కనిపించడం లేదు. గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే పందుల సైరా విహారాన్ని కి, నిర్మూలన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## మూడు మండలాల బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

**● మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు**



**టేకుమట్ల, డిసెంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని పార్టీ జిల్లా, మండల, బూత్ స్థాయి నాయకులకు మరియు కార్యకర్తలకు విజ్ఞప్తి:100 రోజుల్లో అమలు చేస్తామన్న 6 గ్యారంటీలతో పాటు నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి లో అదనంగా తులం బంగారం లాంటి అనేక హామీలను సంవత్సరం కావస్తున్నా ఇప్పటికీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రతి మండల , నియోజకవర్గ కేంద్రంలో బైక్ ర్యాలీ చేయాలని రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు బుధవారం(04-12-2024) రోజు మొగుళ్లపల్లి చిట్యాల టేకుమట్ల మండలాలను కలుపుతూ బైక్ ర్యాలీ ఉంటుంది.దయచేసి మండలంలోని నాయకులు, కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి.

# ముసుగులు తొలగించేలా చర్యలు చేపట్టండి

- లేదంటే ఆందోళనలకు సిద్ధం
- తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన జేఏసి నాయకులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిది, 02డిసెంబర్ (పీసీడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందు నెలకొల్పిన మహనీయుల విగ్రహాలపై ముసుగులు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి నివేదించాలని తిమ్మాపూర్ జేఏసి నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం అందించారు.గత ప్రభుత్వం లో రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రాం ల విగ్రహలపై ముసుగులు తొలగించడం లో జరుగుతున్న కాలయాపన పై అఖిల పక్ష పార్టీ లు, ప్రజాసంఘాలు,ప్రజాసామ్యవాదులంతా కలిసి ఇటీవల జేఏసి గా ఏర్పడిన క్రమంలో మొదటిసారిగా తహసీల్దార్ కు వినతిపత్రం ద్వారా కార్యాచరణ ప్రారంభించనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.విగ్రహాలపై ముసుగులు తీయకపోవడం తో మహనీయుల విగ్రహాలకు గౌరవం కల్పించడం లో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. ముసుగులు తొలగించడం లో జరుగుతున్న నిర్లక్ష్యం విషయంలో, స్థానికంగా ఏర్పడుతున్న సమస్యలపై ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను వినతిపత్రం లో కోరారు. జేఏసి కన్వీనర్ లు మాతంగి శంకర్, దుంద్ర రాజయ్య, సుగుర్తి జగదీశ్వరాచారి, తీన్మార్ మల్లన్న సభ్యులు అఖిల్ పాషా లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహాలపై ముసుగులు తొలగించాలని ఏర్పాటు చేసిన జేఏసి వెనక ఎవ్వరి ప్రొద్భలం లేదని ముఖ్యనాయకులు గమనించాలని తెలిపారు. ఒక వారం పాటు శాంతియుత నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూడా కలుస్తామని అన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కనట్లాయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక గ్రామపంచాయతీ తీర్మానం తో అనుమతులిచ్చారని, కేవలం మహనీయుల విగ్రహాల విషయంలో ఎందుకు గ్రామ పంచాయతీ తీర్మానం ను పక్కన పెట్టుతున్నారని ప్రశ్నించారు. ముసుగులు తొలగించడం విషయం లో త్వరలో స్థానిక ఎమ్మెల్యే ను కలుస్తామని తెలిపారు.తహసీల్దార్ అందుబాటులో లేకపోవడం తో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ వంతడుపుల సంపత్,సభ్యులు పార్నంది జలపతి, కొయడ మురళీ,బోయిని తిరుపతి, సందుపట్ల మల్లేశం,కొమ్ము సంపత్,తుర్పాటి అజయ్, గజా సాగర్,ఇనుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ డౌన్... డౌన్....
# సిఎం రేవంత్ రెడ్డి గద్దె దిగాలి...

- కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై గర్జించిన బిజెపి....



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 02డిసెంబర్(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆరుగ్యారెంటీలు, హామీల అమలు కోసం జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన , ఆందోళన కార్యక్రమాలు...కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు వాగ్దానాలు , ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బిజెపి శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఈ సందర్భంగా భారీ వాహన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నినాదాలు చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులుబాస సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు వాగ్దానాలు చేసిందని, ముఖ్యంగా 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారెంటీ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు పంటకు 500 బోనస్ అని , నేడు కేవలం సన్నవడ్లకే 500 బోనస్ అని రైతాంగాన్ని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతు భరోసా ను ఎగ్గొట్టిందన్నారు. రుణమాఫీ ప్రక్రియను గందరగోళంగా మార్చి, రైతుల జీవితాలతో ఆడుకుంటూ నేడు రైతు పండుగ పేరిట ప్రోగ్రాములు నిర్వహించడానికి సిగ్గుండాలన్నారు. అసలు ఏడాది కింద తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి..? ఎందరికి రేషన్ కార్డులు ఇచ్చారు...? ఇళ్ల స్థలాలు, 5 లక్షల రూపాయలు, పెన్షన్లు, నిరుద్యోగ భృతి, గృహలక్ష్మి, మహిళలకు రూ.2500 , కళ్యాణ లక్ష్మి నగదు తో పాటు తులం బంగారం , విద్యార్థినీ విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ , ప్రతి ఆటో కార్మికునికి ఇస్తామన్న రు.12,000 , తెల్ల రేషన్ కార్డు పై సన్న బియ్యం ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, గ్యారంటీలు అనేకం ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీల్లో, గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని గ్యారంటీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ దమ్ము ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలు, గ్యారంటీల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ మోసాన్ని ఎండగడతామని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచి పెట్టే ప్రసక్తి లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపురమేష్, కొట్టే మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , మీడియా కన్వీనర్ కటకం లోకేష్, అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, పవన్, బండ రమణారెడ్డి, శ్రీనివాస్ , కన్న బోయిన ఓదెలు, సోమిడి వేణు, జాన పట్ల స్వామి, బల్వీర్ సింగ్ , మామిడి చైతన్య లతోపాటు నగర జోన్ బాధ్యులు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వన సమారాధన





**కల్లూరు, 02 డిసెంబర్ (పీసీడబ్ల్యు న్యూస్):** నేడు ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం ఆద్వర్యం లో కార్తీక వన సమారాధన ను కల్లూరు మండలం లో డా . సోమలింగ రెడ్డి మామిడి తోట లో అత్యంత వైభవంగా నిర్వహించటం జరిగింది కల్లూరు మండల అర్చకుల సౌజన్యం తో నిర్వహించిన ఇట్టి వన సమారాధన కు జిల్లా నలుమూలల నుండి అర్చకులు సుమారు 250 మంది అర్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయ వంత0 చేసి నారు ,కార్యక్రమంలో కార్తీక దామోదరపూజ , రుద్రాభిషేకం , జానపద కాళాకారులు పమ్మి రవి బృందం చే ఆటపాట లు నిర్వహించి వచ్చిన అతిథులకు కమ్మని విందు భోజనం ఏర్పాటు చేయటం జరిగింది. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి అన్నావజ్జుల ప్రసాద్ శర్మ ను మరియు రాష్ట్ర సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి విశాలాక్షి ని జిల్లా సంఘం ఘనం గా సన్మానించారు ఈ సందర్భముగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ నేతృత్వంలో అర్చకులకు ప్రభుత్వము ద్వారా లబ్ధి చేకూరే అవకాశం ఉన్న అన్ని విషయాల పై హక్కులు కల్పించే ప్రయత్నం చేస్తామని నిరంతరం అర్చకుల శ్రేయస్సు కొరకు పాటుపడుతున్నమని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు కల్లూరు మండల డిడియన్ అధ్యక్షులు ఇంగువ పూర్ణా నంద శర్మ జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శి లు మునగలేటి రమేష్ శర్మ, మరింగంటి భార్గవ చార్యులు ని సన్మానించారు ఈ సందర్భంగా వన సమారాధనకు విచ్చేసిన వివిధ మండలాల అర్చక సంఘం బాద్యులని శాలువాలతో సన్మానించారు .ఈ కార్యక్రమాన్ని కల్లూరు మండల అర్చకులు ఇంగువ పూర్ణానంద శర్మ ,అమ్మనమంచి కృష్ణ మోహన శర్మ ,నల్లానిచక్రవర్తుల క్రిష్ణ , కోసమసింహం నరేంద్ర భైరవభట్ల నాగేంద్ర ఇతర మండల సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# లాయర్ చల్లా శంకర్ మృతి ఉద్యమకారులకు తీరనిలోటు

- ఐ.ఎఫ్.టి.యు(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి



**హైదరాబాద్, డిసెంబర్-2(పిసీడబ్ల్యు న్యూస్):** పౌర ప్రజాస్వామిక హక్కులనేత, ఖమ్మం కోర్టులో సీనియర్ లాయర్, వివిధ ఎం.ఎల్ సంస్థలకు సుపరిచితుడు అయిన చల్లా శంకర్ మరణం ప్రజా ఉద్యమకారులకు తీరనిలోటు అని ఇఫ్టూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి సోమవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం రోజు తెల్లవారుజామున బ్రెయిన్ స్ట్రోక్ కు గురై తుదిశ్వాస విడిచిన లాయర్ చల్లా శంకర్ విప్లవ విద్యార్థి సంఘం అయిన పి.డి.ఎస్.యు. లో క్రియాశీలకంగా వ్యవహరించారని, మార్క్సిస్టు-లెనినిస్టు సంస్థలకు ప్రియమైన నేస్తంగా కొనసాగారని అన్నారు. రాజ్యా నిర్భందానికి వ్యతిరేకంగా పౌరహక్కుల గొంతుకగా నిలిచి, తప్పుడు కేసులకు గురై జైళ్ళల్లో మగ్గిపోతున్న అనేకమంది విప్లవోద్యమ నాయకులను, కార్యకర్తలను భయటకు తీసుకొచ్చిన న్యాయవాది పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దళారీ దోపిడీ పాలవర్గాలు సృష్టించిన ఆర్థిక, రాజకీయ సంక్షోభానికి వ్యతిరేకంగా ఉద్యమకారులు ఉద్యమిస్తున్న సమయంలో ఫాసిస్టు పోలీసు నిర్భంద దమానకాండకు గురైనప్పుడు అండగా నిలిచారని గుర్తు చేశారు. లాయర్ చల్లా శంకర్ బౌతికంగా లేకమైన, తన సామాజిక బాద్యతను పరిపూర్ణం చేసిన వ్యక్తిగా, ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సారాయి కేసులో ఒకరి అరెస్టు



**పరకాల, డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పెద్ద రాజిపేట కాలనీలో పెట్రోలింగ్ చేస్తుండగా రాజుపేట శివారులో చిన్నేరు కుంట దగ్గర అక్రమంగా ప్రభుత్వం చే నిషేధించబడిన గుడుంబాను తయారు చేస్తున్నారని, నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లేసరికి ఒకతను మమ్ములను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, పట్టుకొని పంచులను పిలిచి వారి సమక్షంలో పంచనామ నిర్వహించి పారిపోయిన అతని వివరములు తెలుసుకొనగా.., అతని పేరు అల్లే రాజు S/o శ్రీనివాస్ Age 28 కులం ముదిరాజ్ occ: కూలి r/o అలియాబాద్ గ్రామం పరకాల మండలం అని తెలిసింది. అక్కడ ఉన్న తెల్లటి క్యాన్ లో సుమారు 20 లీటర్ల గుడుంబా, దాని విలువ సుమారు 6000/- రూపాయలు ఉంటుందని, ప్రాపర్టీని స్వాధీనపరుచుకోని, తయారు చేయడానికి ఉపయోగించే సుమారు 1200 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి పారిపోయిన అల్లె రాజు పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ శివకృష్ణ B. సుధాకర్ HC 956 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్‌ఫ్లవర్ బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్



**వరంగల్,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కీర్తి సురేష్‌ను ఎంపిక చేసినట్లు బంగే ఇండియా వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ వినయ్ శ్రీవాస్తవ నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నటి కీర్తి సురేష్ మాట్లాడుతూ మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తో ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నానని అన్నారు.

# అయ్యప్ప స్వామి పల్లెవేటకు సైన్యాధ్యక్షుడిగా రాణా





**నర్సంపేట, డిసెంబర్ 02,(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట వారు ఎనిమిది తారీఖున నిర్వహిస్తున్న పల్లివేట మహోత్సవంలో అయ్యప్ప స్వామి వారి సర్వ సైన్యాధ్యక్షుడిగా వ్యవహరించి అలాగే పల్లెవేట అన్నదాత ప్రధాతగా ఉండాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి దేవాలయ ప్రధాన అర్చకులు దివేష్ మిశ్రా ఆశీర్వచనం అందించి ఆహ్వానించిన దేవాలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ,దేవాలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్ ,దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి , దేవాలయ కమిటీ కోశాధికారి దొడ్డ రవీందర్,చెంచరావు శ్రీరాముల శంకరయ్య ,శ్రీరామ్ కిరణ్, బాదం రంజిత్, గండు నవీన్ ,రాము,రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టెడ్ ఎడ్ లైసెన్స్ పొందినందుకు జంగపల్లి జెడ్పిఎచ్ఎస్‌ను అభినందించిన కలెక్టర్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 02 డిసెంబర్ (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలం లోని జంగపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెడ్ ఎడ్ లైసెన్స్ పొందినందుకు సోమవారం జిల్లా పమేలా సత్పతి జంగపల్లి ఉపాధ్యాయులు వసుంధర, శ్రీనివాస్ మరియు హెచ్ఎం శారద లను తన కార్యాలయానికి ఆహ్వానించి అభినందనలు తెలియ జేసి సత్కరించినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అదనపు సమూహానికి శిక్షణ ఇవ్వడానికి ఆంగ్ల భాషా ఉపాధ్యాయుల సంఘం ఈఎల్ టి ఎ సహకారంతో జెడ్ పి ఎచ్ ఎస్ జంగపల్లితో కలిసి పని చేయనున్నది . ఈఎల్‌టీఏ బృందాలతో త్వరలో మరో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి అశోక్‌రెడ్డి, ఈఎల్ టి ఎ స్టేట్ జనరల్ సెక్రటరీ వినయధర్‌రాజు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి: సిపిఐ నాయకుల డిమాండ్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 02 డిసెంబర్ (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడం చాలా సంతోషం కానీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం చాలా బాధాకరం అని చాలా మంది రైతులు ఉన్నారు. దీని పై సంబందించిన అధికారులు విచారణ జరిపించి వెంటనే రుణమాఫీ చేయాలి అని ప్రభుత్వంన్ని డిమాండ్ చేసారు. గతంలో చాలా మంది రైతులు అధికారులు తో ఫోటో లు దిగిన వాళ్ళు కు కూడా రుణమాఫీ జరగలేదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాంతల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, మండల నాయకులు కూన మల్లయ్య, బోయిని మల్లయ్య, నయీమ్, కోర్వి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

